# పందికొక్కులు కట్టిన సమాధి

సనగరం పార్థసారథి

చిమ్నీకి పట్టిన మసిలా వుంది ఆకాశం మసిపట్టిన చిమ్నీలా వుంది జట్కా రామయ్య మనస్సు అతని మనస్సు నిలకడగాలేదు ఆవేదనల కడలిగా వుంది దుఃఖం ముంచుకొస్తున్నా నిగ్రహించుకొంటున్నాడు

కన్నీటితో అతని కళ్ళు వుబ్బివున్నాయి గట్టిగా ఏడ్చి మనస్సు కుదుట బరచుకోటానికి అది అనువైన చోటనిపించలేదు రామయ్యకు

రామయ్య బండి కిరువైపులా పది పదిహేను వరకు గుర్రబ్బళ్ళున్నాయి అది బస్టాండు కావటంవలన రద్దీ ఎక్కువగా వుంది

కళ్ల నుండి రాలాల్సిన అశ్రువులు చెంపల నుండి కారుతున్నట్టుగా వుంది అతని ముఖం భుజం మీది చిన్నటవలుతో ముఖం తుడుచుకొంటూ, ఆకాశం వైపు చూశాడు తలెత్తి

నల్లటి మబ్బులు గుంపులు గుంపులుగా పరుగెత్తుతున్నట్టుగా వున్నాయి మబ్బులన్నీ చేరి ముదుసలి అయిపోయిన సూర్యుణ్ణి మింగేశాయి, మృత్యువు దర్మారావు మాష్టార్ని మింగేసినట్టుగా

దర్మారావు మాష్టారు గుర్తుకొచ్చేసరికి రామయ్య ఆగలేక పోయాడు కన్నీరు చెంపల మీదుగా జారింది

చలిగాలి వీచసాగింది

అరే, అప్పుడే తుంపర కూడా పడుతోంది త్వరగా వెళ్ళాలి, అంటున్నాడు ప్రక్కనవున్న జట్కావాడు మరొకనితో

ఉన్నట్టుండి వాన ఎక్కువైనా అవుతుంది గిరాకీలులేవు ఇంటికైనా పోదాం' అంటూ ఒక జట్కావాలా గుర్రాన్ని అదలిస్తూ వెళ్తున్నాడు

ఒక్కొక్కరే వెళ్లి పోయారు జట్కా రామయ్య ఒక్కడే మిగిలాడు

జట్కా వాళ్ల మాటలు అతనికి లీలగా వినిపించాయి కానీ అతని ధ్యాసంతా దర్మారావు మాస్టారిమీదే వుంది

అంత మంచి మాస్టారు చచ్చిపోతే భూదేవి కూడా ఏడ్వాల్సిందే , అనుకున్నాడు రామయ్య

ముఖం మీద పడుతున్న వాన తుంపరులు అతని కన్నీటిని తుడిచేస్తున్నాయి

అంతటి చలిగాలిలో కూడా అతని కళ్ళు మండుతున్నాయి ఏదో వెదుకుతున్నట్టుగా అతను శూన్యంలోకి చూస్తుండి పోయాడు

అతని చూపుల్ని చీకట్లు చేస్తూ ఆకాశంలో మెరుపు మెరిసింది

రామయ్య రెప్పపాటున కళ్ళు మూసి తెరిచాడు వెంటనే దర్మారావు మాస్టారన్న మాటలు గుర్తుకొచ్చాయి

రామయ్యా' జీవితానికి మెరపు తీగకు అట్టే వ్యత్యాసం లేదు జీవితం అంతటి క్షణికమన్నమాట

అప్పుడాయన మాటల్ని తను నమ్మలేదు

అవును, దర్మయ్య బాబూ' మీ మాట యిప్పుడు నిజమనిపిస్తోంది మీకూ, మెరపు తీగకు భేదం లేదు

రామయ్యకు, దర్మారావు మాష్టారుకు పదిహేనేళ్ల అనుబంధముంది అది మట్టిపాలయి పది గంటలయినా కాలేదు

జట్కా బండిలో మోకాళ్ల మీద తలపెట్టుకొని, ముడుచుకొని కూర్చున్నాడు చెంపలమీదుగా జారుతున్న వెచ్చటి కన్నీరు మోకాటిని తడిపేస్తోంది

ఎక్కడో మెరిసిన మెరుపు, దాన్ని వెన్నంటి వురిమిన వురుముకు రామయ్య వులిక్కిపడ్డాడు ఈదరగాలికి కొద్దిగా వణికాడు

ఎంతగా ముడుచుకొని కూర్చున్నా వర్షపు తుంపరలతో పాటు ధర్మారావు మీది జ్ఞాపకాలు రామయ్యను తాకుతూనే వున్నాయి

* * * *

ఆనాడు బండి దిగుతూనే, వీధి అరుగుమీద కూర్చుని బాధపడుతున్న మాస్టారు దగ్గరకొచ్చి అడిగాడు రామయ్య ఆయన మౌనంగా తలెత్తాడు

ఆయన కళ్ళు నీటి బుగ్గల్లా వున్నాయి తన్ను చూడగానేకన్నీరు బొట బొట కారుస్తూ, రామయ్యా, అన్నాడు

ఆయన గొంతు జీరబోయింది

ఆయన కళ్లలో నీళ్ళు చూసేసరికి తనలో కలిగిన ఆవేదన కారణం తెలియక చెలరేగిన ఆందోళన కలసిపోగా, ఏం జరిగింది దర్మయ్య బాబూ' అన్నాడు తను

పైనున్న వుత్తరీయాన్ని ముఖం మీద కప్పుకొని, రెండు క్షణాల తరువాత ముఖము, కళ్ళు తుడుచుకొంటూ అన్నాడు

రామయ్యా, నేను పుట్టకపోయి వుంటే ఎవరికీ బాధ వుండేదికాదు పుట్టిన వెంటనే చచ్చిపోయి వుంటే యింత అవమానం కలిగేదికాదు ఇంత జరిగి కూడా నాకు చావు రాలేదంటే నేను పాపమేమి చేసుకొన్నానో

ఏదో తీవ్రమైన సంఘటనే జరిగి వుండాలనుకున్నాడు తను ఆ వివరాలు అడిగి మరింత బాధ పెట్టడం యిష్టంలేక పోయింది తనకు

ఎన్నిసార్లు తుడుచుకొన్నా ఆయన కళ్ళు తడి అవుతూనేవున్నాయి 'ఆయన భార్యను పోగొట్టుకొన్నప్పుడు కూడా యింతగా బాధపడలేదు కానీ యీ వేళ యింతగా కృంగిపోతున్నాడు, అని అనుకున్నాడు తను

రామయ్యా నేను టీచర్‌గా చేరి నలభై ఏళ్ళు కావస్తోంది నేడో రేపో రిటైరు కాబోతున్నాను కొన్ని వేల మందికైనా చదువు చెప్పివుంటాను అయినా ఎవరి మనస్సును నొప్పించి వుండను , అని ఆగాడు మాస్టారు

ఆయన మాటలు తనకేమీ అర్థం కాలేదు

ఆయనే మళ్లీ అన్నాడు, ఇన్నేళ్ల అనుబవం, నా సౌమ్య ప్రవృత్తి అన్నీ మట్టిపాలయ్యాయి ఈనాడు ఒక పిల్లవాని తండ్రి నన్ను హీనాతి హీనంగా అవమానించాడు అతను యీ ప్రాంతపు వాడయ్యుంటే నా దగ్గర చదువుకునే వుంటాడు

ఒక్కొక్కమాటే తూచి అన్నాడు

ధర్మారావుతో పాటు పని చేస్తున్న శ్రీపతిరావు ద్వారా తెలిసింది కారణం

ఆ వూళ్లోనే పని చేస్తున్న బ్యాంకి మేనేజరు కొడుకు దర్మారావు మాస్టారు క్లాసులో చదువుతున్నాడట హోమ్ వర్క్ చేసుకురాకపోతే, 'యికమీదటయినా తప్పక చేసుకురా,' అని మాస్టారు అన్నాడట అంతే! ఆ పిల్లవాడికి అవమానమనిపించి ఏడుస్తూ వెళ్ళిపోయాడు వాని తండ్రి వచ్చి మాస్టార్ని హీనంగా నానా మాటలు అని, వెళ్లిపోయాడట తను అంతా విని, 'మీరంతా చూస్తూ వుండిపోయారా? అని అడిగాడు శ్రీపతిరావును

మాస్టారి సంస్కారం మా చేతుల్ని కట్టేసింది, అన్నాడు శ్రీపతిరావు

ఆయనంతే బాబూ' నోట్లో నాలిక లేనివాడు ఏమైనాఅడిగితే 'పేదవాడికి నోట్లో నాలిక వున్నా వొకటే లేకున్నా వొకటే' అని అంటాడు

* * * *

గతానికి వర్తమానానికి మధ్య వూగిసలాడుతూ, అంతే అంతే! అలాంటి ధర్మయ్య బాబు మళ్ళీ పుట్టడు, పిచ్చివాడులా పైకి అన్నాడు మెల్లగా

వాన అదికం కాసాగింది విపరీతమైన వురుములు మెరుపులతో వాతావరణం బయంకరంగా వుంది

రామయ్య యింటికి వెళ్దామనుకుంటున్నా

మనస్సు ఎదురు తిరుగుతోంది

దర్మారావు మాస్టారు యింటి ప్రక్కనే రామయ్య వేసుకున్న గుడిసె మాస్టారులేక బోసిపోయిన యింటి ముందునుంచీ వెళ్ళి, రామయ్య భరించలేడు అందుకే ఎంత కష్టంగా వున్నా అక్కడనుండి కదలడం యిష్టంలేదు రామయ్యకు

ఎదురుగా వున్న హోటల్‌లోని గోడ గడియారం పదిగంటలు కొట్టింది

ఏయ్, జట్కా' అని అరుస్తున్నారెవరో

ఆ పిలుపు నిద్రనుండి మేల్కొన్నట్టయింది తన పేరు 'జట్కా' కాకపోయినా ఆపిలుపుకు అలవాటు పడి, కళ్ళు నులుముకొంటూ చూశాడు

ముగ్గురు నిలబడి వున్నారు

రామయ్యనుండి జవాబు ఆశించకుండా జబర్దస్తీగా జట్కాలో కూర్చొన్నారు

నాకు ఆరోగ్యం బాగాలేదు ఈ బండి ఎక్కడికీ వెళ్ళదు వారు అంత దురుసుగ బండి ఎక్కడం కష్టం కల్గించింది రామయ్యకు

'అదేం కుదరదు వెళ్ళి తీరాల్సిందే. ఆ ముగ్గురిలో ఒకడన్నాడు

అతడి గొంతు గరగర మంటోంది అందరు తాగినట్టు వున్నారు ఒక్కటే కంపు తాగిన వారితో వాదించి లాభం వుండదనుకున్నాడు

ఎక్కడికి? అడిగాడు రామయ్య

ఊరవతల పాత బంగళాకు, మరొకడు జవాబుగా అన్నాడు

ఆ ముండల సత్రానికా?' ఈసడింపుగా అన్నాడు రామయ్య

ఏదైతే నీకేం? నీక్కావలసింది కూలి డబ్బులు పద మాట్లాడక, అతడి మాటల్లో అదికారం ధ్వనిస్తోంది

రామయ్య అతడి వైపు చూశాడు అతడి వయస్సు పాతికేళ్ళయినా వుండవనుకున్నాడు

గుర్రాన్ని అదలించాడు

బండిలో ముగ్గురు మత్తులో అసభ్యంగా ఏవేవో మాట్లాడుకొంటున్నారు

బయట వర్షం లోపల వాసన భరించలేనిదిగా వుంది రామయ్యకు

'అధః పతనము చెందేవాడికి మొదటి మెట్టు, ఆఖరిమెట్టు త్రాగుడే దాని జోలికి నువ్వెప్పుడు పోవద్దు రామయ్యా, ధర్మారావు మాస్టారు ఒకనాడన్న మాటలు గుర్తుకొచ్చాయి

చలికి, వానకు గుర్రం సకిలించింది

బండీలో నున్నవారు గట్టిగా నవ్వుకొంటున్నారు వెర్రిగా మాట్లాడుకొంటున్నారు

చలికి తట్టుకోలేను రామయ్యా, అని చిరుగులు పడిన రగ్గును నిండుగ కప్పుకునేవాడు ఇప్పుడీ చలికి ఏలా అయితున్నాడో మరచిపోదామని ఎంతగా ప్రయత్నించినా వీల్లేక పోతోంది రామయ్యకు

సంవత్సరం క్రితమే రిటైర్ అయ్యాడు దర్మారావు మాస్టారు ఆనాడు అతని ముఖంలో ఏ మాత్రం సంతోషం కన్పించలేదు రామయ్యకు ఈనాటినుండి నా జీవితం ఆఖరి దశకు వచ్చేసింది ఇంతవరకు నేనెవరికీ సాయం చేయలేని స్థితిలో వున్నా.



యితరులకు భారం కాకుండా జీవించాను నాకు పిల్లల్లేకపోయినా యితరుల పిల్లలతో ఆనందం పంచుకున్నాను ఇక రేపటినుండి ఎలా జీవిస్తానో ఏమో ఎంతో నిరాశగా అన్నాడు

అంత దిగులెందుకు దర్మయ్య బాబూ' అడిగాడు రామయ్య

వస్తున్న జీతం యికమీదరాదు ఎలా గడపాలో తెలియడం లేదు

ఉద్యోగం అయిపోయిం తరువాత యిస్తారే, అది రాదా దర్మయ్య బాబూ!

ప్రావిడెంటు ఫండ్ కొంత రావాలి పెన్షన్ కూడా యిస్తారు ఎప్పుడు యిస్తారో ఏమో?

మీ దగ్గర చదువుకున్నోళ్ళు యిందరున్నారు గదా' మీరు ప్రయత్నం చేస్తే త్వరగా రాక పోతుందా?

నువ్వు అమాయకుడవు రామయ్యా' యీ లోకం తీరువేరు. నిరాశ దర్మారావు మాస్టార్ని వదల్లేదు

కానీ ఆయన ప్రయత్నం మానలేదు

ఆరునెలల్లో కొన్ని వందలసార్లు ఆఫీసు చుట్టూ తిరిగాడు ఆయన ఫైలు కదల్లేదు

రామయ్యా' దరిద్రం మహా శాపం మనిషికి అది అతన్ని సగం చంపేస్తుంది మిగిలిన సగం దరిద్రం పోగొట్టుకోడానికి చేసే ప్రయత్నంలో చస్తాడు అయినా మనిషి ప్రయత్నం మానలేడు. అతని మాటల్లాగే మనిషి కూడా దీనంగా కనిపించాడు రామయ్యకు

అది సరే మీ సంగతేమయింది దర్మయ్య బాబూ'

ఏమీ కాలేదు ఏమీకాదు. నిర్లిప్తంగా అన్నాడు దర్మారావు మాస్టారు. ఇంతవరకు ఆ సెక్షనులో వున్నతను మరో సెక్షనుకు బదిలీ అయ్యాడట క్రొత్తగ మరో కతను ఆ సీటుకు వచ్చాడు నాకు సంబందించిన ఫైలు ఎక్కడుందో వెదకాలట వారం పదిరోజుల తరువాత రమ్మన్నాడు చూశావా' ఆరు నెలలుగా కానిది పదిరోజుల్లో అవుతుందా? అతను చేస్తాడా'

చేస్తాడేమో?

చేయగలడు కాని చేయడు ఈ వాతా వరణానికి ఎప్పుడో మార్పు రావాలి అంతవరకు ఆశతో జీవించాలి

దర్మారావు మాస్టారు వద్దకు ఒకటి రెండు తరగతుల విద్యార్థులు ట్యూషన్‌కు వస్తున్నారు వారివద్ద డబ్బు తీసుకోడం ఆయన కిష్టం లేదు కానీ జీవించడానికి మరో ఆదారం లేదు ఆ డబ్బు కూడా పాతిక రూపాయలకు మించడం లేదు ఆదాయం చాలక ఒకోపూట ఒకోరోజు వుపవాసం చేసేవాడు

ధర్మారావు మాస్టారుకి రాను రాను బలహీనత ఎక్కువైపోయింది పెరుగుతున్న వయస్సు పోషణ లేకపోవడం అతనికి శతాధిక వృద్ధినిలా చేశాయి

నీరసం ముంచు కొస్తున్నా ఆఫీసుకు వెళ్ళి ప్రావిడెంటు ఫండుకోసం ప్రయత్నం చేస్తూనే

## ఆకాశం

నిరుపేద గుండెల్లో గూడుకట్టుకున్న దైన్యంలా
ఆకాశంలో మబ్బు కమ్మింది
జీతాల రోజున ఉద్యోగి నవ్వే నవ్వులా
ఆకాశంలో మెరుపు మెరిసింది
కాలుజారిన కూతురిపై విరుచుకుపడే తండ్రిలా
ఆకాశంలో ఉరుము ఉరిమింది
అవినీతి అధికారుల జేబుల్లో కురిసే రూకల్లా
ఆకాశం నుండి వాన కురిసింది

– సురేంద్రరావ్ నిమ్మల

## పందికొక్కులు కట్టిన సమాధి

వున్నాడు

కడుపు కట్టి నేను కూడబెట్టుకొన్న డబ్బులు రావాలంటే ఎన్ని బాదలో చూశావా? మొదటి తారీఖున వస్తే చెక్కు యిస్తామన్నాడు గుమాస్తా

పోనీలే దర్మయ్య బాబూ' యిప్పటికైనా కష్టాలు తీరినట్టే. సంతోషం వ్యక్తం చేశాడు రామయ్య

లేదు. రామయ్యా' మన కష్టాలు తీరేటివికావు పని త్వరగా అయ్యేందుకు ఫైవాడికి సర్దాలని రెండువందలు తెమ్మన్నాడు ఆ మాట విని నిరుత్తరుడైపోయాడు రామయ్య

ఈ వేళ తారీఖు పది ఇక యిరవై రోజులే గడువు రాత్రి పగలు కూలినాలి అయినా చేసి సంపాదిద్దామంటే. నాకు శరీరంలో శక్తి ఎక్కడుంది ఆ గుమాస్తాకు రెండు వందలెలా యివ్వగలను నా ప్రావిడెంటు ఫండు ఎలా తెచ్చుకోగలను ఈ జన్మలింతే , అని అంటూండగ ధర్మారావు మాస్టారి కళ్ళలో నీళ్ళు తిరిగాయి

మీరేం అధైర్య పడకండి నాబండి గుర్రం అమ్మి డబ్బు తెచ్చియిస్తాను

వద్దు. రామయ్యా' అలాంటి పని చెయొద్దు నీకున్న జీవనోపాధి పోగొట్టుకోవద్దు రుచి మరగిన పందికొక్కులు యీ రెండు వందలే సరి పోతాయా? అన్నిటినీ నిర్ణయించేది ఆ దేవుడే

తరువాత వారం రోజులకు మాస్టారుకి జ్వరం వచ్చింది 'లంఖణం చేస్తే పోతుందిలే,' అని ఒకపూట నిరాహారంగా వున్నాడు వస్తులకు అలవాటు పడిన అతని దేహం జ్వరాన్ని వదలకపోగా మరింత విషమింప జేసింది

రామయ్య తన శక్తికి మించే వుపచారాలు చేశాడు మందు లిప్పించాడు అయినా జ్వరం ఏమాత్రం తగ్గలేదు చాలా బలహీనంగా అయిపోయాడు

రేపే మొదటి తారీఖు ఈ వేళ జ్వరం తగ్గితే రేపుదయం ఆఫీసు కెళ్ళి చెక్కు తెచ్చుకోవాలి." అలాగే బాబూ'. రామయ్యకు దర్మారావు మాస్టారుకు బ్రతుకుతాడన్న నమ్మకంలేదు

ఆ మాట అన్న తరువాత దర్మారావు మాస్టారు రెండు గంటలన్నా బ్రతకలేదు ఆయనకు అయిన వారు. ముందు వెనుక వున్నవారు అంతా కలసి రామయ్యా ఒక్కడే రామయ్యే సమాధిచేసి వచ్చాడు తనకు దర్మారావు మాస్టారుకు వున్న అనుబంధాన్ని సమాధి చేసి వచ్చి చిన్న 'పిల్లాడిలా ఏడ్చాడు

* * * *

వర్షంలో ప్రకృతి బీభత్సంగా వుంది ఎక్కడో పిడుగు పడ్డట్టు భయంకరమైన శబ్దమయ్యింది

ఆ శబ్దానికి రామయ్యా ఆలోచనలనుండి తేరుకున్నాడు

బయటి వాతావరణంతో తమకేమీ పట్టనట్టు జట్కాలో వున్న ముగ్గురు వుత్సాహంగా గోలగోలగా మాట్లాడుకొంటున్నారు

సాంబయ్యా' యీ వేళ నువ్విచ్చిన పార్టీకన్నా పెద్ద పార్టీ నేను యిస్తాను రేపు ఆ ముగ్గురిలో ఒకడంటున్నాడు

నువ్వా. ఆంజనేయులు' పార్టీ యివ్వడం , కిచకిచమని నవ్వాడు సాంబయ్య

ఏం నేనైతే యివ్వలేననా? రేపు రెండొందలు ఒక టీచర్ తెచ్చియిస్తాడు ఆయన పి ఎఫ్ నేనే చూస్తున్నా అన్నాడు ఆంజనేయులు హుషారుగా

వారి మాటల్ని వినసాగాడు రామయ్య

ఆంజనేయులు యింతకీ ఎవరో ఆటీచర్ అడిగాడు సాంబయ్యా ఎవరో ఒక అమాయకుడు పేరు దర్మారావు తాపీగా అన్నాడు ఆంజనేయులు

రక్కున ఆగిపోయింది జట్కా

వర్షం పడుతూనే వుంది మెరుస్తూనే వుంది ఆకాశం ఆంజనేయులు బయటకు తొంగి చూసి. ఇదేంటి స్మశానం దగ్గర నిలిపావు ఇది దాటి వెళ్ళాలి బంగళాకు. అన్నాడు

రామయ్య మనస్సు స్థంభించి పోయింది

ఏంటయ్యా. అలా చూస్తావు? బండిపోనీ. అరిచాడు సాంబయ్య

దర్మారావు మాస్టారు యింకలేడు. బాబూ' గద్గద స్వరంతో అన్నాడు

ఏం? ఎందుకు ఆంజనేయులు కంగారుగా అడిగాడు తనకు వస్తాయనుకున్న రెండు వందలు రాకపోతాయేమోనని

మీరందరు కలసి అతన్ని సమాది చేశారు. అని చేతితో బాట కటువైపు చూపించాడు

అంతలో మెరుపు మెరిసింది

ఆ కాంతిలో ఆంజనేయులుకు సమాది కనిపించింది ఆ షాక్కు తట్టుకోలేక ముందుకు తూలి పడబోయాడు పడకుండా సాంబయ్యా పట్టుకున్నాడు

నిర్వికారంగా రామయ్యా బండిని ముందుకు తోలాడు □